Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
21-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 121

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత

చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా

అన్నయ్యకు అభిన్దనలు తెలిపిని పవన్ కళ్యాణ్

2లో



## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

ఉదయం 9.30 నుంచి ప్రారంభం

5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన

పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ

# సై అంటే సై

## అంటున్న రసమయి..!

### కవ్వంపల్లి - లడాయి ఎందుకో తెలుసా..?

### కవ్వంపల్లి అవినీతి మొత్తం సాక్ష్యాలతో..!

రసమయి దమ్ముంటే చర్చకు రావాలని ఛాలెంజ్

దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని రసమయికి ఛాలెంజ్

కవ్వంపల్లి అవినీతిపై త్వరలోనే కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు..!

రసమయి ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు... ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

సై అంటే సై, బస్తీమే సవాల్... రా

ఈ లొల్లి.. ఎంత వరకు వెళ్తుందో... చూడాలి.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** ఒకరేమో ఎమ్మెల్యే.. మరొకరు మాజీ ఎమ్మెల్యే. సాధారంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కామనే. కానీ ఈ ఇద్దరి మధ్య ఫైట్ పీక్స్‌కి చేరింది. నువ్వెంత అంటే నువ్వెంత అని అనుకునే వరకు వచ్చింది. సై అంటే సై అంటూ తలలు ఎగరేస్తున్నారు ఆ ఇద్దరు ప్రజాప్రతినిధులు. ఘాటు విమర్శలే కాదు... ట్వీట్ వార్‌తోనూ పొలిటికల్ హీట్ రాజేశారు. ఇంతకీ... వీరి మధ్య గొడవ ఎందుకింత తారాస్థాయికి చేరిందో తెలుసా...?

2లో



## వాళ్లకు టీటీడీ ఉంటే

# మనకు వైటీడీ

రోజుకు 18 గంటలు పని చేస్తుంటే నాకు పట్టు రాలేదట

హుందాగా ఉంటే అర్థం చేసుకునేవాళ్లు ఉండాలిగా

మాకు మానవత్వం, విజ్ఞత ఉంది. మీకు అవి లేవు

అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సర్కారుపై దుష్ప్రచారం

11% వడ్డీకి అప్పు తెస్తే నేను దాన్ని 5 శాతానికి మార్పించా

నోటిఫికేషన్లు ఇచ్చి.. కేసులు వేసి భర్తీ చేయకుండా ఆపేశారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజం

టెంపర్‌మెంట్ విషయంలో తగ్గేదే లేదని స్పష్టీకరణ

588 మందికి కారుణ్య.. 334 మందికి కొలువు పత్రాలు

హైదరాబాద్: 'గత పాలకులు రిటైర్డ్ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ.8 వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారు. నెలకు కొంతమందికి అవసరానికి అనుగుణంగా సర్దుతున్నాం. మరోవైపు కొత్తగా నెలకు వెయ్యి మంది రిటైర్ అవుతున్నారు. వారికి బెనిఫిట్స్ ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేవు.

2లో

## దొంగల్లాగా రావాల్సిన

# అవసరమేముంది

దొగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా

సభకు రాకుండా..సంతకాలు చేయడం సబబేనా

ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?

అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా? అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు.

మిగతా 2లో

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ నెత్తుటిధార

బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో వేర్వేరు ఎన్‌కౌంటర్లు

కనీసం 30 మంది మావోయిస్టుల మృతి

2లో



# బెట్టింగ్యాప్స్ కేసులో విచారణ

పంజగుట్ట పోలీసుల విచారణకు విష్ణుప్రియ

సెల్‌ఫోన్ సీజ్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బెట్టింగ్ యాప్స ప్రమోషన్స వ్యవహారంలో యాంకర్ విష్ణుప్రియను మూడు గంటల పాటు- పోలీసులు విచారించారు. ఆమె స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. విష్ణుప్రియ మొబైల్‌ను పంజాగుట్ట పోలీసులు సీజ్ చేశారు. బెట్టింగ్ యాప్స కేసులో గురువారం ఆరుమంది విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ కేవలం విష్ణుప్రియ మాత్రమే పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

మిగతా 2లో



## వరుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

ఎసి సద్దాంగా ఊహించుకున్న జగన్

అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం

జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

మిగతా 9లో

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు



విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది

అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది

ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు

సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**సూర్యాపేట,(క్రైమ్ మిర్రర్):** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ–ఆర్ పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో



## ఎస్సీవర్గీకరణ హీరోలు

# మందకృష్ణ, చంద్రబాబు

వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది

మందకృష్ణ గుండె ధర్యంతో మాదిగలకు బలం






# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు– ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు– ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు– తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ–ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ–ఆర్ఎస్ పుట్టు–క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ–ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు– కాంగ్రెస్‌కు, ఇటు–బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమి (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు–న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# బెట్టింగ్యాప్స్ కేసులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విష్ణుప్రియను కూడా రెండు రోజుల క్రితమే విచారణకు హాజరుకావాలని నోటీ–సులు ఇచ్చారు పోలీసులు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, రెండు రోజులు తనకు సమయం ఇవ్వాలని విష్ణుప్రియ పోలీసులను కోరారు. ఇందుకు పోలీసులు అనుమతి ఇవ్వడంతో గురువారం విష్ణుప్రియ వ్యక్తిగతంగా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఉదయం 10:15 గంటలకు విష్ణుప్రియ పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరవగా.. దాదాపు మూడు గంటల పాటు– విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విష్ణుప్రియతో పాటు– ఆమె తరపున న్యాయవాది విచారణకు హాజరయ్యారు. ఇక విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో భారీగా డబ్బులు తీసుకున్నట్లు– విష్ణుప్రియ ఒప్పుకున్నారు. మొత్తం 15 బెట్టింగ్ యాప్‌లకు ఆమె ప్రమోషన్స్ చేశారు. ఇంస్టాగ్రామ్ వేదిక ద్వారా బెట్టింగ్ ప్రమోషన్ చేశారు. ఇప్పటికే విష్ణుప్రియ బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పోలీసులు తీసుకున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్‌కు సంబంధించి విష్ణుప్రియకు సంబంధించిన పోస్టింగ్‌లను ఇప్పటికే పంజాగుట్ట పోలీసులు గుర్తించారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే విధంగా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పోస్టింగ్‌లు పెట్టడం, ఆ యాప్‌ల్లో డబ్బులు పెట్టి సంపాదించవచ్చని డైరెక్ట్‌గా చాలా మందిని బెట్టింగ్ వైపుకు మళ్లించే విధంగా విష్ణుప్రియ పోస్టింగ్‌లు పెట్టారు. వాటిపైనే మూడు గంటల పాటు పోలీసులు సుదీర్ఘంగా విచారణ జరిపారు. ఈ కేసులో నిందితురాలుగా ఉన్న విష్ణుప్రియ మొబైల్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా అందుబాటు–లో ఉండాలని పంజాగుట్ట పోలీసులు ఆదేశించారు. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ఇప్పటికే 11 మందిని నిందితులుగా చేర్చారు పోలీసులు. వారందరికీ కూడా వ్యక్తిగతంగా నోటీ–సులు జారీ చేశారు. రోజువారి విచారణలో భాగంగా ముగ్గురు ముగ్గురు చొప్పున విచారణకు రావాలని ఆదేశించినప్పటికీ కేవలం ఇద్దరు మాత్రమే విచారణకు హాజరయ్యారు. టేస్టీ తేజ విచారణకు హాజరయ్యారు. సోషల్‌మీడియాలో బెట్టింగ్ యాప్‌లపై పోస్టులు పెట్టిన కానిస్టేబుల్ కిరణ్ గౌడ్ కూడా పోలీసుల ఎదుట వ్యక్తిగతంగా విచారణకు రాగా.. మూడు గంటల పాటు– పోలీసులు అతడిని విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ నెత్తుటిధార

న్యూఢిల్లీ: మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వారికి కంచుకోట అయిన ఛత్తీస్‌గఢ్ మరోసారి రక్తమోడింది. బస్తర్ అడవుల్లో నెల రోజులుగా నిశ్శబ్ద వాతావరణం ఉండగా గురువారం ఒక్కసారిగా తుపాకులు గర్జించాయి. బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కనీసం 30 మంది మావోయిస్టులు మరణించారు. దంతెవాడ, సుక్మా జిల్లాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పశ్చిమ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ, టాస్క్‌ఫోర్స్, సీఆర్‌పీఎఫ్‌కు చెందిన సుమారు 700 మంది భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఉదయం 7 గంటల సమయంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. కాల్పుల అనంతరం ఘటనాస్థలిలో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా మధ్యాహ్నం సమయానికి 18 మంది మావోయిస్టుల మృతదేహాలు లభించగా, సాయంత్రం 6 గంటల సమయానికి ఈ సంఖ్య 26కు చేరింది. ఘటనా స్థలం నుంచి

# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు– ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు–బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు–డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# సై అంటే సై అంటున్న రసమయి..!



కరీంనగర్ జిల్లా మానుకొండూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు కవ్వంపల్లి సత్యనారాయణ. ఈయనపై అవినీతి ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. సీఎం రిలీఫ్ ఫండ్‌లో పెద్ద స్కామ్ చేశారంటూ ఆరోపించారు. అంతేకాదు.. కమిషన్ల కోసం పాత కాంట్రాక్ట్ పనులను రద్దు చేశారని కూడా విమర్శించారు. ఈ ఆరోపణలపై... దమ్మంటే చర్చకు రావాలని కవ్వంపల్లి ట్వీట్ చేయడంతో... గొడవ మొదలైంది. కవ్వంపల్లి, రసమయి మధ్య సవాళ్ల పర్వం నడిచింది.. నడుస్తోంది కూడా. కవ్వంపల్లి అవినీతి మొత్తం సాక్ష్యాలతో సహా తన దగ్గర ఉందని అంటున్నాడు రసమయి. దుమ్మంటే చర్చకు రావాలని ఛాలెంజ్ చేశాడు. రసమయి ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. సై అంటే సై, బస్తీమే సవాల్... రా చూసుకుందాం.. అనే రీతిలో ప్రతిసవాళ్లు చేశాడు కవ్వంపల్లి. ఆరోపించడం కాదు... దమ్మంటే ఆధారాలు బయటపెట్టాలని రసమయికి ఛాలెంజ్ చేశాడు. నా చిట్టా ఆయన దగ్గర ఉండటం ఏంటి... రసమయి దండుకున్న కమిషన్ల చిట్టానే తన దగ్గర ఉందన్నాడు. చిన్న చిన్న పదవులు ఇప్పించేందుకు కూడా డబ్బులు తీసుకున్న చరిత్ర రసమయి బాలకిషన్‌ది అని కౌంటర్ ఇచ్చారు. వీటిపై దమ్మంటే చర్చకు రా.. చూసుకుందా.. దాక్కునే వైఖరి తనది కాదంటూ కవ్వంపల్లి ట్వీట్ చేశాడు. దీనికి రియాక్ట్ అయిన రసమయి... నియోజకవర్గంలో కనిపించకుండా హైదరాబాద్‌లో దాక్కున్నది నువ్వే అంటూ రివర్స్ ఎటాక్ చేశారు. కవ్వంపల్లి అవినీతిపై త్వరలోనే కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు రసమయి. వీరి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరడంతో... బుధవారం (మార్చి 19న) రసమయి ఇంటిని ముట్టడించారు కాంగ్రెస్ కార్యకర్తలు. దీంతో.. ఈ రచ్చ మరింత ముదిరింది. ఇద్దరి మధ్య పచ్చ గడ్డి వస్తే భగ్గుమనేలా ఉంది. దమ్మంటే క్యాంప్ ఆఫీసుకు రా.. చర్చకు సిద్ధంగా ఉన్నానని రసమయి అంటున్నారు. ఈ లొల్లి.. ఎంత వరకు వెళ్తుందో... చూడాలి.

# వాళ్లకు టీటీడీ ఉంటే మనకు వైటీడీ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే రాష్ట్రంలో కొత్త భవన నిర్మాణాలకు సంబంధించి 'బిల్డ్ నౌ' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఇందుకోసం 'ఆన్‌లైన్'లో దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి అనుమతి పత్రాలు అందజేసిన అనంతరం ప్రసంగించారు. 'ఒక ప్రాజెక్టుకు డీపీఆర్ ఇచ్చి, పద్ధతి ప్రకారం అప్పు తీసుకుంటే 4 శాతం వడ్డీకి అప్పులు ఇచ్చేందుకు ఎన్నో సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. కానీ గుట్టుగా కమీషన్ల కోసం కాళేశ్వరానికి 11 శాతం వడ్డీతో అప్పు తెచ్చారు. దాన్ని 5 శాతం చేసేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పటి పాలకులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే నేను సీఎం అయ్యాక రూ.1.53 లక్షల కోట్లు అప్పులు తెచ్చిన. ఇందులో రూ.88వేల కోట్లు అసలు, రూ.66 వేల కోట్లు మిత్తి కింద కట్టిన. ఈ డబ్బు నాదగ్గర ఉండుంటే గంటలోనే రుణమాఫీ చేసేవాడిని. 25 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చేవాడిని. ఎన్నో అద్భుతాలు చేసేవాణ్ణి. అప్పట్లో రోజుకు లక్ష టన్నుల చొప్పున ఇసుక దోచుకున్నరు. రూ.7 వేల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌లో రైతుబజార్‌ల తరహాలో ఇసుక బజార్‌లు పెట్టి మూడు ప్రాంతాల్లో అమ్ముతున్నం. అంతా ఆన్‌లైన్‌లోనే..' అని సీఎం చెప్పారు. 'ప్రజలు మాపై కోపంగా ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు. ఎందుకు మాపై కోపం?. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకపత్రాలు అందిస్తున్నందుకా..? అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసే అవకాశం కల్పించినందుకా? రేవంత్‌రెడ్డికి పాలనపై పట్టు రాలేదని మాట్లాడుతున్నారుం. రాజయ్య, ఈటల లాంటి బలహీనవర్గాల వారిని సస్పెండ్ చేస్తేనే పట్టు వచ్చినట్టాం? మేం గడీలలో పెరగలేదు. నల్లమల అడవుల్లో పేదలను చూస్తూ పెరిగాం. అందుకే మాకు మానవత్వం ఉంది.. మీకు లేదు. ముఖ్యమంత్రికి విజ్ఞత ఉండాలిం. మేం విజ్ఞత ప్రదర్శిస్తున్నాం. ఆ విజ్ఞత లేకపోవడం వల్లే ఆయన ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాలేకపోతున్నారు..' అని రేవంత్ విమర్శించారు. 'మిస్ వరల్డ్ పోటీలపై కూడా కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పర్యాటక రంగానికి ఇదొక అద్భుతమైన అవకాశం. ప్రపంచం తెలంగాణ వైపు చూడబోతోంది. మే 7 నుంచి 31 వరకు ఈ పోటీలు ఇక్కడ జరగబోతున్నాయి. వేలాది మంది విదేశీయులు రాబోతున్నారు. వివిధ రంగాలకు ఉపాధి లభిస్తుంది. 3 వేల విదేశీ ఛానెల్స్, పత్రికలు రాబోతున్నాయి. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారు. భవిష్యత్‌లో వందల కోట్ల ఆదాయం రాబోతోంది. ఫార్ములా%–%ఈ రేస్ ముసుగులో మీరు ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారు. మీకు, మాకూ పోలికా? పట్టింపులేకుండా వ్యవహరించిన విధానం మీదిం. పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పం మాది. త్వరలోనే యాదగిరిగుట్టను వైటీడీ బోర్డు ద్వారా విశ్వవ్యాప్తం చేయబోతున్నాం..' అని సీఎం తెలిపారు. 'ఈ కారుణ్య నియామకాలు మీ హక్కు. మీ కుటుంబసభ్యుల నుంచి వారసత్వంగా మీకు రావాల్సిన ఉద్యోగాలు ఇవి. గత పాలకులు ఈ నియామకాలను పట్టించుకోలేదంటే.. ఎంత నిర్లక్ష్యం వహించిందో ఆలోచించండి.

# బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

### టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు

### రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు





**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

### జిహెచ్‌ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**మహబూబాబాద్,(క్రైమ్ మిర్రర్):** కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

## పాదయాత్రకు సిద్ధం అవుతున్న కెటిఆర్

### వచ్చే యేడాది ప్రారంభిస్తానని వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్టు- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధమవుతున్నానని తెలిపారు. అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీ-ఆర్.. డిసెంబరు వరకు పార్టీ బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. భారాస రజతోత్సవాలతో పాటు- శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీ-ల ఏర్పాటు- సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు- వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగసభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు.పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అయిపోతారన్న నమ్మకం రాజకీయ నాయకుల్లో బలపడిపోయింది. అందుకే పాదయాత్ర చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రకు సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందని ఆయన అన్నారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ పాదయాత్ర చేసి పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉమ్మడి ఏపిలో తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2003, ఏప్రిల్ 9వ తేదీన పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం అయింది. మొత్తం 60 రోజుల పాటు- 1,500 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, పశ్చిమ, తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల మీదుగా 11 జిల్లాల్లో పర్యటించారు. శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వద్ద పాదయాత్ర ముగిసింది. మరుసటి సంవత్సరం 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'వస్తున్నా.. మీకోసం' పేరిట పాదయాత్ర చేశారు. 62 ఏళ్ల వయసులో 7 నెలల పాటు-కుటుంబానికి దూరంగా ఉంటూ వేల కిలోమీటర్లు నడిచారు.

## మిస్ వరల్డ్ 2025 పోటీలకు

# హైదరాబాద్ ఆతిథ్యం

### మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు

### తెలంగాణ ఖ్యాతి..పర్యాటకానికి మహర్దశ

### ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పేరు ప్రఖ్యాతులతో పాటు- ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిల్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## ఎసిబికి చిక్కిన లంచగొండి సబ్ రిజిస్ట్రార్

**జనగామ, (క్రైమ్ మిర్రర్):** రూ. 20 వేలు లంచం తీసుకుంటూ స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన గురువారం చోటు- చేసుకుంది. చిల్పూరు మండలం వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన బట్టమేకల యాదగిరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిద్దరికీ తమ ఆస్తిలోని ఇల్లు, ఖాళీ స్థలాన్ని సమానంగా పంచాలనే ఉద్దేశంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇద్దరు కుమారులు బట్టమేకల శివరాజు, ధర్మరాజు వచ్చారు. 500 గజాల ఇంటి స్థలం ఉంది. దీనిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా పార్ట్.1 పార్. 2గా చేస్తానని రూ. 22 వేలు ఇవ్వాలన్నారు. దీంతో ఇద్దరు కుమారులు డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని చెప్పడంతో మధ్యవర్తి వారి వద్దకు వచ్చి ఒప్పందం కుదుర్చుకొని రూ. 20 వేలకు ఒప్పుకున్నారు.ఇబ్బందులు పడ్డ శివరాజు హన్మకొండలోని ఏసీబీ డీఎస్పీ సాంబయ్యను కలవగా పథకం ప్రకారం గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో రూ. 20 వేలు రామకృష్ణ వద్ద అసిస్టెంటు-గా పనిచేస్తున్న రమేశ్‌కు అందించారు. దీంతో వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు-కొని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం ఏసీబి ఆఫీసులో సరెండర్ చేస్తున్నట్లు- ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అక్రమంగా డబ్బులు అడిగినా.. ఇబ్బందులకు గురిచేసినా మాకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్. రాజు, ఎస్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టు 'రాశి చక్రగతులలో/రాత్రిందివాల పరిణామాలలో/ బ్రహ్మాండ గోళాల పరిభ్రమణాలలో/ కల్పాంతాలకు పూర్వం కదలిక పొందిన/ పరమాణువు సంకల్పంలో...' ప్రభ వించిన మానవుడు మరోసారి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. కేవలం ఎనిమిది రోజులని భావించింది కాస్తా 286 రోజులపాటు అంతరిక్షంలో ఉండిపోక తప్పని వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, వారిని వెనక్కి తీసుకురావడానికి వెళ్ళిన మరో ఇద్దరూ నిర్దేశించిన సమయానికల్లా క్షేమంగా, సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడం సంక్లిష్టమైన సవాళ్లపై విజ్ఞాన శాస్త్రం సాధించిన అపూర్వ విజయం. మెక్సికో జలసంధి కెరటాల్లో వారిని తీసుకొచ్చిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ కాప్స్యూల్ తేలియాడుతుండగా డాల్ఫిన్ల గుంపు దాని చుట్టూ వలయాకారంలో స్వాగతిస్తున్నట్టు తిరుగాడటం ఆహ్లాదాన్ని పంచింది. మంగళవారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)ను వీడి దాదాపు 16 గంటలు ప్రయాణించి భారత కాలమానం ప్రకారం తెల్లారు జామున 3.30కి చేరు కున్నారు. అంతరిక్షానికి రాకపోకలు సాగించటం, అక్కడున్నన్నాళ్లూ నిరంతర పరిశోధనల్లో నిమ గ్నులు కావటం ఒక అనుపమానమైన, అసాధారణమైన విన్యాసం. ఎంతో ఏకాగ్రత, మరెంతో ఆత్మ విశ్వాసమూ, ఓరిమి ఉంటే తప్ప ఆ పరిశోధనలు పరిపూర్తి చేయటం కష్టం.

ఎంతో ఇరుకైన ఒక చిన్న స్థలాన్ని మిగిలిన వారితో పంచుకోక తప్పక పోవటం సామాన్య విషయం కాదు. నిరుడు జూన్ 5న అంతరిక్షయానం ప్రారంభం కాగా, ఆ మరునాడు అక్కడికి చేరుకుని ఐఎస్ఎస్‌లో ఈ వ్యోమ గాములు పని ప్రారంభించారు. సునీత ఇప్పటికే మూడుసార్లు అంతరిక్షయానం చేయటంతో పాటు ఒక దఫా ఐఎస్ఎస్ కమాండర్‌గానూ వ్యవహరించారు.

సునీత, బుచ్ అంతరిక్షంలో చిక్కుకుపోయా రనటాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగీకరించటం లేదు. వారిని సురక్షితంగా దించేందుకు అనువైన సమయం కోసం ఎదురుచూశామంటున్నది. వారికున్నంత ఆత్మవిశ్వాసం సాధారణ ప్రజలకుండదు. అందుకే సునీత రాక కోసం మానవాళి

## నిరీక్షణ ఫలించిన క్షణం...

మొత్తం ఆదుర్దా ప్రదర్శించింది.

అంతరిక్షయానం ఎనిమిది రోజులే అనుకుని వెళ్లి తొమ్మిది నెలలు ఉండక తప్పక పోవటమంటే అది వారి మానసిక స్థితిని మాత్రమే కాదు... శారీరక స్థితిగతులనూ ప్రభావితం చేస్తుంది. కేవలం ఎనిమిది రోజులకోసమైతే వారు సాధారణ వ్యాయామంతో సరిపెట్టుకోవచ్చు. అసలు చేయక పోయినా ఫరవాలేదంటారు. కానీ ఇంత సుదీర్ఘకాలం అక్కడ కొనసాగాలంటే మాత్రం శరీ రాన్ని బాగా కష్టపెట్టాలి. సుదీర్ఘ వ్యాయామం తప్పదు. గుండె, రక్తనాళాలూ సక్రమంగా పని చేయ టానికి అవి అవసరం.

ఈ వ్యాయామాలు సహజంగానే కష్టంతో కూడుకున్నవి గనుక అందుకు వారిని మానసికంగా సంసిద్ధుల్ని చేయటంతోపాటు వారి దినచర్యలో అవసరమైన మార్పులు చేయాల్సి వస్తుంది. వారికి అందాల్సిన ప్యాకేజ్డ్ ఆహారం వివిధ రకాల రుచులతో సిద్ధంగానే ఉన్నా నచ్చింది తినడానికి లేదు. నిర్ణీత కొలతలో వాటిని తీసుకోవాల్సి ఉంటుంది.

ఇన్నిటిని తట్టుకుంటూ, నిర్దిష్టమైన సమయాల్లో వ్యాయామాలు చేస్తూ పరిశోధనలు సాగించటం, అందులో వెల్లడైన అంశా లపై పరస్పరం చర్చించుకుని నిర్ధారణలకు రావటం అంతరిక్ష యాత్రికులకు తప్పనిసరి.

ఇంతవరకూ మూడు దఫాలు అంతరిక్ష యాత్రకు వెళ్లిన సునీత మొత్తం 62 గంటల 6 నిమి షాలు స్పేస్ వాక్ చేశారంటే... ఆ రకంగా ఆమె మహిళా అంతరిక్ష యాత్రికుల్లో అగ్రస్థానాన్నీ, మొత్తం వ్యోమగాముల్లో నాలుగో స్థానాన్నీ పొందారంటే... అది సునీత దృఢసంకల్పానికి అద్దం పడుతుంది. ఈ అంతరిక్ష యానంలో భూమికి 408 కిలోమీటర్ల ఎత్తులో 900 గంటలపాటు ఆమె వివిధ రకాలైన 150 పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. ఈ తొమ్మిది నెలల్లో ఆమె పరిశోధనలు సాగించిన ఐఎస్ఎస్... భూకక్ష్యలో 4,576 సార్లు తిరగ్గా ఆ నిడివి 19 కోట్ల 40 లక్షల కిలోమీటర్లు! అబ్బురపరిచే విషయమిది. అవకాశం లభిస్తే స్త్రీలు అందరినీ మించుతారనడానికి సునీత ప్రతీక. ఈ అంతరిక్ష యాత్రలైనా, అంతరిక్ష నౌకల అన్వేషణలైనా... వాటి అంతిమ సారాంశం ఏక గ్రహజీవిగా ఉన్న మనిషిని బహు గ్రహజీవిగా మార్చటం. అంతరిక్షంలో సాగించే పరిశోధనలు భవి ష్యత్తులో మనుషులందరూ సునాయాసంగా గ్రహాంతర యానాలు చేయటానికి, అక్కడి పరిస్థితు లకు తట్టుకోవటానికీ తోడ్పడతాయి. ఈ యాత్రలు మున్ముందు మనుషుల్ని పోలిన గ్రహాంతర జీవులతో మనల్ని అనుసంధానించవచ్చు. 1906లో హెచ్‌జీ వెల్స్ రచించిన 'వార్ ఆఫ్ ది వర్ల్డ్స్' నవల ఊహించినట్టు ఆ గ్రహాంతర జీవులు మనపైకి దండయాత్రకొచ్చే ప్రమాదమూ లేకపోలేదు. విశ్వం గురించిన మన జ్ఞానం పరిధి రోజురోజుకూ విస్తరిస్తోంది. కోట్లాది కాంతి సంవత్సరాల దూరంలో సైతం లెక్కలేనన్ని పాలపుంతలున్నాయని, భూమిని పోలిన గ్రహాల ఆచూకీ తెలిసిందని శాస్త్రవేత్తలు చెబుతుంటే ఎంతో విస్మయం కలుగుతుంది. రెక్కలు కట్టుకుని పైపైకి వెళ్లేకొద్దీ మన భూమి సూది మొన మోపినంత పరిమాణంలో కనిపిస్తుంది. అక్కడి నుంచి చూస్తే మనం కృత్రిమంగా ఏర్పర్చుకున్న సరిహద్దులు, ఆర్థిక సామాజిక తారతమ్యాలు కనబడవు. విషాదమేమంటే... ఎదిగినకొద్దీ విశాలం కావాల్సిన చూపు కాస్తా మూఢ విశ్వాసాల్లో, మూర?త్వపు మలుపుల్లో సంకు చితమవుతోంది.

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు.




# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం పూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక

వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్ధగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్

కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## సాయం చేయడం ఆదృష్టం!

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# మోదీ ఆహ్వానం.. భారత్‌కు సునీతా విలియమ్స్ రాక





ఢిల్లీ: సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సునీతా విలియమ్స్ రాకపై భారత ప్రధాని మోదీ స్పందించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్ల పై చిలుకు భారతీయులు ఎంతగానో గర్విస్తున్నారని మోదీ అన్నారు. ఈ క్రమంలో సునీతా విలియమ్స్‌ను మోదీ భారత్‌కు ఆహ్వానించారు. ఈ మేరకు ఆమెకు రాసిన లేఖను ఢిల్లీలో తనను కలిసిన నాసా మాజీ వ్యోమగామి మైక్ మాసిమినోకు అందించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ లేఖలో..'మీరు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా మా అందరి హృదయాలకు ఎప్పుడూ అత్యంత సన్నిహితంగానే ఉంటారు. అతి త్వరలో మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఆత్రుతగా ఉన్నాం. తిరిగి రాగానే భారత్‌కు రండి. అద్వితీయ విజయాలు సాధించిన మీవంటి ఆత్మీయ పుత్రికకు ఆతిథ్యమిచ్చేందుకు దేశం ఎదురు చూస్తోంది. ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతున్నాను' అంటూ సునీతకు లేఖ రాశారు. ఈ క్రమంలో మోదీ లేఖపై సునీతా విలియమ్స్ కుటుంబ సభ్యులు స్పందించారు. ఈ సందర్భంగా ఆమె సోదరి ఫాల్గుని పాండ్యా మీడియాతో మాట్లాడుతూ.. సునీతా విలియమ్స్ తిరిగి భూమికి చేరుకోవడం ఆనందంగా ఉంది. త్వరలో భారత్‌లో పర్యటిస్తారు. మేమందరం కలిసి టూర్‌కు వెళ్లాలని కూడా ప్లాన్ చేస్తున్నాం. దానికి కొంచెం సమయం పడుతుంది. ఇదే సమయంలో సునీత మరోసారి అంతరిక్ష యాత్ర చేపడతారా? అని ప్రశ్నించగా.. అది ఆమె ఎంపిక అని చెప్పుకొచ్చారు. అనంతరం, మోదీకి, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ బిల్లు ఆమోదం తెలంగాణ బిసిల విజయం

## బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ



**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ , శాసనమండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందడం అనేది తెలంగాణ బిసి ల విజయం. సమస్త తెలంగాణ బీసీ సమాజం గొంతు గా నిలబడి ముందుండి నడిపించి విజయానికి కారణమైన కవిత కి ధన్యవాదాలు. యునైటెడ్ పూలే ఫ్రంట్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలులో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని చెప్పేసి హామీ ఇచ్చి జనగణన చేసి అందులో భాగంగా అసెంబ్లీలో మండలి లో బిసి బిల్లు పెట్టడం అనేది ముమ్మాటికి కవితమ్మ విజయంగా భావిస్తున్నాం ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని గమనించి మొదటి నుండి యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఏర్పాటుచేసి అన్ని జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి తద్వారా సమస్త తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసి ఒకటే బిల్లులో పెట్టడం ద్వారా న్యాయపరమైనటువంటి చిక్కులను సృష్టించి తెలంగాణలో బీసీలను మోసగించే అవకాశం ఉన్నదాన్ని గ్రహించి అలా కాకుండా ఉండడం కోసం మూడు ప్రత్యేక వేరువేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి అసెంబ్లీలో మండలిలో బిల్లు పెట్టించి దాన్ని ఆమోదించడం ద్వారా తెలంగాణ బీసీ సమాజానికి కవితమ్మ ద్వారా జరిగినటువంటి మేలు యునైటెడ్ పూలే ఫ్రంట్ విజయంగా కవితమ్మ విజయంగా భావిస్తా వున్నాం కాబట్టి సమస్త తెలంగాణ బీసీ సమాజం,యునైటెడ్ పూలే ఫ్రంట్ అన్ని కుల సంఘాల నాయకులు అందరూ కూడా తెలంగాణ వ్యాప్తంగా భారీగా సంబరాలు చేసి భవిష్యత్తులో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయకుండా ఉండడానికి కంకణ బద్ధులై పని చేయాలని తద్వారా మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కుతాయి అని చెప్పేసి భావిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్స్ చట్టాన్ని తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేనియెడల ఇది తెలంగాణ బీసీ సమాజాన్ని మోసగించడానికి కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి కుట్రగా భావిస్తామని చెప్పేసి తెలియజేస్తా వున్నాం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, జిల్లా నాయకుడు జక్కడి ధన్వంత రెడ్డి, గ్రామ శాఖ అద్యక్షుడు తెలంగాణ బిక్షం, లారీ బిక్షపతి, ఉప్పల శ్రీను, జక్కిడి యాదిరెడ్డి, చిలువేరు వెంకులు, చిలువేరు ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న పంచాయతీ 4 దుకాణాల నిర్వహణకు వేలం పాట

### ప్రత్యేక అధికారి ఎస్ ఝాన్సీ

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలకేంద్రంలో తై బజార్, గ్రామ పంచాయతీ పరిధిలో గల 4 దుకాణలకు నిర్వహణ కొరకు ఈ నెల 25 న మంగళవారం రోజు ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి ఎస్ ఝాన్సీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు ఈ నెల 24 లోపు గ్రామపంచాయతీ కార్యాలయంలో రూ.5000 నగదు చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. అత్యధిక ధర పాడిన వారికి టెండర్ అందిస్తారని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయంనందు సంప్రదించాలని సూచించారు.



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### పంతంగి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ

చౌటుప్పల్, మార్చి 20, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. 70 ఏళ్ల దోపిడి, 40 ఏళ్ల కళ, 30 ఏళ్ల పోరాటం, కొన్ని లక్షల మంది కార్యకర్తల త్యాగం ఒక బలమైన నాయకుని నాయకత్వం అన్నారు. ఇది ముమ్మాటికీ మందకృష్ణ ఉద్యమ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం అమలైందని మందకృష్ణ మాదిగ లాంటి వ్యక్తి మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతి చేసుకున్న అదృష్టమని అన్నారు. మాదిగ జాతికి మరో అంబేద్కర్ గా మందకృష్ణ మాదిగ ను అభివర్ణిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ వెంకట్, బోయ నిరంజన్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రవణ్ కుమార్, ప్రకాష్, శివకుమార్, అఖిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

### మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్: చింతల రాజు ముదిరాజ్



**చౌటుప్పల్, మార్చి 20, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని మునుగోడు నియోజవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శామకూర మధు, కేతరాజు శ్రీకాంత్, బొల్లమోని శ్రీకాంత్, బొల్లమోని నరేందర్, ముఖేష్, సాయి కృషి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న కంటి ఆపరేషన్లు

### 6 వ విడతగా బయలుదేరిన ఉచిత కంటి ఆపరేషన్ ప్రయాణికుల బస్సు

### మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి తల్లి పేరు మీద సుశీలమ్మ ఫౌండేషన్ ప్రారంభించి పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కొన్ని వందల మందికి పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల 9న నాంపల్లి మండలంలో కంటి వైద్య పరీక్షలు నిర్వచించి ఆపరేషన్ కు సెలెక్ట్ అయిన వారిని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి విడతల వారీగా పంపించడం లో భాగంగా గురు వారం 6వ బస్సు లో మరికొంతమందిని పంపించడం జరిగింది. ఇప్పటివరకు పంపించిన 5 విడతలలో కంటి ఆపరేషన్లకు పంపించిన వారిని ఆపరేషన్ అనంతరం విజయవంతంగా వారిని వారి స్వగృహాలకు చేర్చడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల టౌన్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల్ మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, మండల నాయకులు గాదేపాక నాగరాజు, జంపాల సైదులు వట్టి కోటి శంకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస్ పథకము నిరుద్యోగులకు ఒక వరం లాంటిది

### కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకము నిరుద్యోగ యువకులకు ఒక వరం లాంటిదని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు. గురువారం పరిగి నియోజకవర్గ కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గారిని కలిసి నిరుద్యోగులు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినందుకు నిరుద్యోగుల తరపున చౌడాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పక్షాన ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఉమ్మడి కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి.రాము,మండల సీనియర్ నాయకులు అంజు నాయక్,రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నిర్వహణ ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి: కె మల్లికార్జునరావు



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** ఈనెల 21 నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి అయ్యినట్లు గురువారం మండల విద్యాధికారి కె.మల్లికార్జున రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నాంపల్లి మండల కేంద్రంలోని రెండు సెంటర్ల లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 180 విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 165 మంది విద్యార్థులు మొత్తం 345 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మండలంలోని విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు.

## 42 శాతం బీసీ బిల్లును ఆమోదించడం అభినందనీయం: పొన్నం దేవరాజ్ గౌడ్




రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయం వద్ద న్యాయవాదుల సంబురాలు

ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్: బీసీలకు 42 శాతం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని హర్షిస్తూ గురువారం ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయాల ప్రాంగణంలో న్యాయవాదులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం బీసీలకు విద్య, ఉద్యోగ, రంగాల్లో అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం అవకాశాలు కల్పించిన విధంగానే పార్లమెంటులో కూడా బీసీ బిల్లును ఆమోదించేలా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా రమేష్, బొడ్డు భిక్షపతి గౌడ్, శంకరయ్య, భిక్షమయ్య, బర్ల సునీత, కేరిత్, అనసూయ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి అండగా ఉంటాము

### కొప్పుల హరీశ్వర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

### పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదవడానికి అండగా ఉంటామని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. గురువారం పరిగి మండలం లక్నాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ గారి కుమార్తె సుంకరి శ్రీలక్ష్మి కామినేని మెడికల్ కళాశాల యందు ఉచితంగా ఎంబీబీఎస్ సీటును సాధించారు. వారికి ట్యూషన్ ఫీజు నిమిత్తమై కొప్పుల హరీశ్వర్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా 50 వేల రూపాయలను మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ అరవింద్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపిటిసి మాణిక్యం మాజీ కౌన్సిలర్ కృష్ణ విజయ్ కృష్ణ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 21-3-2025

# చౌటుప్పల్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే





**చౌటుప్పల్, మార్చి 20, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు చౌటుప్పల్ లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. కల్వకుంట్ల తారక రామారావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యలో చౌటుప్పల్ పట్టణానికి చేరుకోగానే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు, పేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రశంసించారు. ప్రజల అభివృద్ధికి కేటీఆర్ నాయకత్వం కీలకమని, రాష్ట్రంలో నిరంతర అభివృద్ధికి ఆయన మార్గదర్శకత్వం అవసరమని పేర్కొన్నారు. కేటీఆర్ స్వాగత కార్యక్రమాన్ని ముగించుకుని, ప్రజలతో మమేకమైన తర్వాత సూర్యాపేట వైపు తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేశ్వర్ రెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, సుర్వి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎండి హాతర్ పాషా, నలపరాజు రమేష్, మున్నా, చెక్క రాములు, చెవగోని మహేష్, జువ్వి శివ, బాలగోని శ్రీనివాస్, బండ్ల శ్రీకాంత్, దోర్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ పారిశ్రామిక రంగానికి ప్రత్యేక విద్యుత్ ఫీడర్ ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పారిశ్రామిక, వాణిజ్య, గృహ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) కోరారు. గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో విద్యుత్ అధికారులు, రైస్ మిల్లర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బియ్యం పరిశ్రమ కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో చర్చించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పారిశ్రామిక అవసరాల కోసం ప్రత్యేక ఫీడర్, వాణిజ్య, గృహ వినియోగం కోసం మరొక ఫీడర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు**

మిర్యాలగూడ ప్రాంతం ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్లులు కలిగిన ప్రాంతమని, దీనికి తగిన విధంగా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి విద్యుత్ సమస్య ఎక్కడా తలెత్తలేదని, ప్రతిపక్షాలు అవగాహన రాహిత్యంతో దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.


**చిరు వ్యాపారుల కోసం ప్రత్యేక మార్కెట్**

చిరు వ్యాపారులను ప్రోత్సహించేందుకు ఫ్లైఓవర్ క్రింద ప్రత్యేక మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో రైస్ మిల్లర్స్ కూడా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో టీజీఎస్పీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బిక్షపతి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఐతగోని వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి, ఇతర విద్యుత్ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సముచిత న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**సీఎం రేవంత్ రెడ్డి, నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**చలమల్ల కృష్ణారెడ్డి యువసేన చౌటుప్పల్**



**చౌటుప్పల్, మార్చి 20, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ చలమల్ల కృష్ణారెడ్డి యువసేన అధ్యక్షులు వెలుగు రాంబాబు అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చలమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చలమల్ల కృష్ణారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ చలమల్ల కృష్ణారెడ్డి యువసేన నాయకులు ఎండి వసీమ్, పాలకూర్ల సాయి, పొగిళ్ల నరేష్, జమ్ముల వర్ధన్, ఎండి ముజాయుద్దీన్, మలిగే ఉప్పి, కొత్తూరు నాని, ఎండి అజ్జా బాబు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల డిమాండ్ ను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్**



**చౌటుప్పల్, మార్చి 20, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి)::** దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ బ్లాక్, మండల కమిటీ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఊదరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి దామోదర రాజనర్సింహ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు తగినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు ఊదరి నరసింహ, గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బర్రె నరసింహ, ఎర్రగుంట వెంకటేష్, కొమ్ము లక్ష్మయ్య, బండమీది వెంకటేష్, బండమీది ఎల్లయ్య, ఊదరి రమేష్, ఎర్ర శంకర్, ఊదరి శంకర్, మాదాని గోపాల్, పస్తం గంగారాములు, గుడ్డేటి దశరథ, బోయ వెంకట్, బోయ ఆనంద్, బోయ అరవింద్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం ప్రజలకు ఎంతో మేలు

**ఆర్టీసీ సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది**

**ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో మేలు**

**ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి ఆర్టీసీ బస్టాండ్ లో 5 నూతన బస్సులను జెండా ఊపి వారు ప్రారంభించారు. పరిగి-షాద్నగర్ రెండు బస్సులు, పరిగి-మహబూబ్నగర్ రెండు బస్సులు, అలాగే పరిగి-హైదరాబాద్ వరకు ఒక బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీకి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాత పెద్దపీట వేశారని మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం ప్రారంభించి మహిళలకు ఎంతో మేలు చేశారని వారు తెలిపారు. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన దేశంలో మొదటి సారిగా %ాజ% వర్గీకరణ చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే గారిని సన్మానించారు. గతంలో ఎమ్మెల్యే నిధుల నుండి బస్ బెస్,టాయిలెట్స్ మరియు బస్టాండ్లో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని,మొత్తం 17 బస్సులు మంజూరు చేయించడం జరిగిందని,రెండు నెలల క్రితం 4 బస్సులను ప్రారంభించడం జరిగిందని, ఆరు గుర్తు చేశారు. పరిగి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు నిన్న బడ్జెట్ లో నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులను ఆహ్వానించి ప్రాజెక్టు నిర్మాణానికి తొందర్లోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 5 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, చదువుకున్న నిరుద్యోగులు చైతన్యం ఉన్నవారికి రూ. 4 లక్షల వరకూ ఈ పథకం కింద ఉపాధి కల్పించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 4 వేల నుంచి 5 వేల మంది ది పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గండ్వీడ్ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నస్కల్ అశోక్, పార్టీ యువజన అధ్యక్షులు చింతకాయల జంగయ్య, పర్మయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్టీసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం సేవలో తనయుడు..

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):బతుకు బాట నేర్పిన తండ్రి శాశ్వతంగా దూరమైనా ఆ జ్ఞాపకాలను పదిలం చేస్తూ తోచిన మేరకు తోచిన తిరులో సేవలు చేస్తున్నారు గడ్డం పెద్ద జంగయ్య తనయుడు గడ్డం నవీన్,రాజు,మనువడు అజయ్. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడంతో మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్,ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ శుభసంద్భాన్ని పురస్కరించుకొని గడ్డం పెద్ద జంగయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు గడ్డం నవీన్,గడ్డం రాజు,పెద్ద మనువడు అజయ్ లు కలిసి పలువురికి డప్పులు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహనీయుల కృషి ఎన్నటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం సుధాకర్,మామిడి శ్రీనివాస్ రెడ్డి,వడ్ల నరసింహులు,మాజీ ఎంపీటిసి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వినిత కరుణాకర్ గౌడ్,షాపురం మాణిక్యం,గడ్డం శంకరయ్య,శేరి,సత్యనారాయణ,షాపురం రామచందర్,కావలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# రైతు పోలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## నీటి కాల్వల వద్ద అవసరమైన తగు చర్యలు కల్పించాలి

## ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకోవాలి

## యాసంగి పంటకు నీటి విడుదల పై సమీక్షించిన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో మార్చి-20: జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పోలాలు సరిగా నీటి సరఫరా కోరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్ధవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల, పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరి లో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్వల పై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,మంథని ఈ ఈ బాల రామయ్య ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కమాన్ పూర్ మండలం యూసుఫ్ లల్లు

## ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో ఈ రోజు కమాన్ పూర్ మండలం లో యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ లల్లూ గారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నమంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబరీ శ్రీనివాస్ నల్లెల్లి శంకర్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఉమర్ అడ్వకేట్ షబానా తదితరులు పాల్గొన్నారు.




# జాబ్ క్యాలెండర్ అమలు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయండి

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో కొండూరి వెంకటేష్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ విచ్చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఒక వైపు ఎస్సి వర్గీకరణ మరో వైపు బీసీ రిజర్వేషన్ల పెంపు ఈ రెండింటిని కారణంగా చూపడం సరైనది కాదన్నారు. ఎంతో ఆశతో ఎదురు చూసే నిరుద్యోగులకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకారం తప్పకుండా నోటిఫికేషన్ వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ,మారాగొని నాగరాజు, గడ్డం యాదగిరి,శనిగల నరేష్, వీరమల్ల నవీన్, రావుల ప్రశాంత్,గడ్డం యాదగిరి, ఐతరాజు కిరణ్, కొండూరు వంశీ, ఏలుగు ప్రవీణ్, దుబ్బాక సాయి చరణ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పర్యటనకు వెళ్తున్న కేటీఆర్ కి స్వాగతం

## తెలంగాణ సర్పంచ్ ల జేఏసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య గౌడ్

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామ మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ సూర్యాపేట పర్యటనకు వెళ్తున్న కేటీఆర్ కి ఆందోల్ మైసమ్మ గుడి దగ్గర పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి వణుకు పుట్టిస్తూ ప్రజల పక్షాన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమరుచాలని ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ రైతులకు పంట పొలాలకు ప్రభుత్వం నీటిని అందించలేక విఫలమయ్యారు రైతుల కు భరోసా కల్పించేందుకు పోరాటం చేస్తున్న కేటీఆర్ కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు



# సమాజ సేవ చేయాలంటే కావాల్సింది..

## డబ్బు కాదు..మనసు కావాలి



కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు..

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):సమాజ సేవ చేయాలంటే కావాల్సింది డబ్బు కాదు,మనసు.అదే మనసు లేకపోతే ఎంత డబ్బు ఉన్న కించిత్తు సేవ చేయడం కూడా కనీసం సాధ్యం కాదని మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు విద్యార్థులకు విశదపరిచారు.మొయినాబాద్ మండలం చిన్నమంగళారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ప్రదానం చేసి ఆదర్శంగా అడుగులు వేస్తున్నారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాసి గ్రామానికి చక్కటి పేరు తీసుకురావాలన్నారు.సమాజంలో పదిమందికి సహకరిస్తున్నామంటే కేవలం మాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మాకు నేర్పిన సేవాభావమే అన్నారు.అందుకే ఇట్లాంటి ప్రక్రియలను నేనెప్పుడూ సంతోషంగా చేస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం.......

కోదాడ మార్చి 20 ( క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చమన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారాంరెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,ఇర్ల నరసింహారెడ్డి, మందలపు శేషు,ముండ్రా శివరామకృష్ణ, పులి సులోచన రావు ,పులి రాజారావు, తుమాటి నాగిరెడ్డి ,కుక్కడపు నాగరాజు సైదులు, మొహమ్మద్ రఫీ, బండి చిన్నకోటయ్య కొండా పూర్ణ చంద్రరావు, వెంకటేశ్వర్లు, అల్స కాని శరభయ్య, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో కోదాడ శ్రీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## మ్యాథ్స్ సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీ స్కూల్ కు రాష్ట్రస్థాయి ర్యాంకులు

కోడాడ మార్చి 20 ( క్రైమ్ మిర్రర్): శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ పట్టణానికి చెందిన శ్రీ స్కూల్ పాఠశాల విద్యార్థులు 20 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు డి నైనిక, నాలుగవ ర్యాంకు ఎండి అబ్దుల్ రెహమాన్, సిహెచ్ లిఖిల్ ప్రీతివ్ లు సాధించారు. జిల్లా స్థాయిలో జిల్లా మొదటి ర్యాంకు సాయి సూరజ్,రెండవ ర్యాంకు ఏ పూజ శ్రీ, మూడవ ర్యాంకు పి ఆశ్వాద్, ఎండి రిదా మెహన్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన సందర్భంగా విద్యార్థులు రవీంద్ర భారతి లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్ లాల్ లావిడియా చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.కాగా గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ టి. నరేష్, కరస్పాండెంట్. వేదాంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు





# వికలాంగురాలికి ట్రై సైకిల్ ను బహూకరించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ క్రైమ్ మిర్రర్ :** మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వికలాంగులకు చేయూత కార్యక్రమంలో భాగంగా జిల్లెలగూడ 40వ డివిజన్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సోనీకి వికలాంగుల ట్రై సైకిల్ వాహనంను డివిజన్ మాజీ కార్పొరేటర్ గడ్డమీది రేఖా లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సిద్ధల లావణ్య బీరప్ప, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ శీను నాయక్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బన బోయిన గోపి యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజు, నాయకులు అవినాష్, సంరెడ్డి వెంకటరెడ్డి, వీరారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐవోసీ చీఫ్‌గా క్రిస్టీ

### తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు

కోస్టా నవారీనో(గ్రీస్): అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) కొత్త శకం ఆరంభం కాబోతున్నది. జింబాబ్వేకు చెందిన రెండు సార్లు ఒలింపిక్స్ స్వర్ణ విజేత క్రిస్టీ కోవెంట్రీ ఐవోసీ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైంది. గురువారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో క్రిస్టీ విజయానికి అవసరమైన 49 ఓట్లు దక్కించుకుని విజేతగా నిలిచింది. దీంతో 131 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఐవోసీలో తొలి మహిళా అధ్యక్షురాలిగా క్రిస్టీ కోవెంట్రీ అరుదైన ఘనత సొంతం చేసుకుంది. మొత్తం 97 మంది ఐవోసీ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, జువాన్ అంటానియో సమరంచ్‌కు 28 ఓట్లు, సెబాస్టియన్ కో 8 ఓట్లతో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 12 ఏండ్ల పాటు ఐవోసీ బాస్‌గా వ్యవహరించిన థామస్ బాచ్ స్థానంలో క్రిస్టీ కోవెంట్రీ బాధ్యతలు స్వీకరించనుంది. లాస్‌ఏంజిల్(2028) ఒలింపిక్స్ నిర్వహణతో పాటు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్, మిడిల్‌ఈస్ట్ పోటీపడుతున్న నేపథ్యంలో క్రిస్టీ కీలక సవాళ్లు ఎదుర్కొనే అవకాశముంది.





## చాంపియన్స్‌కు 58 కోట్ల రివార్డు

ముంబై : ఇటీవలే దుబాయ్ వేదికగా ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. 12 ఏండ్ల విరామం తర్వాత చాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమ్‌ఇండియాకు రూ.58 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించింది. ఇది ఐసీసీ ప్రైజ్‌మనీ (రూ. 19.50 కోట్లు) కంటే మూడు రెట్లు అధికం కావడం విశేషం. బీసీసీఐ ప్రకటించిన నగదు బహుమానంలో జట్టు సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 3 కోట్లు అందనుంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌కూ ఆటగాళ్లతో సమానంగా రూ. 3 కోట్లు దక్కనుంది. అతడి కోచింగ్ బృందం (రియాన్ దస్కటె, అభిషేక్ నాయర్, సితాన్షు కొటక్, మోర్నీ మోర్కెల్, దిలీప్)తో పాటు ఇతర సహాయక సిబ్బందికి తలా రూ. 50 లక్షలు అందనున్నాయి. జట్టుతో ప్రయాణించిన బీసీసీఐ ప్రతినిధులకు తలా రూ. 25 లక్షలు దక్కుతాయి.

## చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు



ముంబై: టీమ్ ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్.. ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. 2020లో వీరి వివాహం జరగగా 2022 నుంచే ఈ ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. గత నెల 5న పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్న చాహల్-ధనశ్రీకి ముంబైలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు గురువారం విడాకులు మంజూరు చేసింది. విచారణ నిమిత్తం ఈ ఇద్దరూ మధ్యాహ్నం బాంద్రా న్యాయస్థానానికి హాజరవగా వీరికి కోర్టు విడాకులు ఇచ్చిందని చాహల్ తరపు న్యాయవాది నితిన్ గుప్తా వెల్లడించారు. భరణం కింద చాహల్.. ధనశ్రీకి రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించగా అందులో ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్టు సమాచారం.

# ఉమ్మిపై నిషేధం ఎత్తివేత

### ఐపీఎల్-18నుంచి అమలు చేయనున్న బీసీసీఐ

### సారథులకూ శుభవార్త..కెప్టెన్ల సమావేశంలో కీలక నిర్ణయాలు

ముంబై : బ్యాటర్ల ఆధిపత్యం చెలాయించే ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో 18వ సీజన్‌కు ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బౌలర్లకు శుభవార్త చెప్పింది. బంతికి లాలాజలం (ఉమ్మి) రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తేసింది. శనివారం నుంచి మొదలుకాబోయే ఐపీఎల్-18వ సీజన్ నుంచి ఈ నిబంధన అమలులోకి రానుంది. ముంబైలో జరిగిన కెప్టెన్ల సమావేశంలో బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బోర్డు ప్రతిపాదనకు మెజారిటీ సారథులు అంగీకారం తెలిపారు. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో బౌలర్లు బంతికి ఉమ్మి రాయడం గతంలో కొనసాగింది. కానీ కరోనా వైరస్ విజృంభణ కారణంగా ఐసీసీ దీనిపై నిషేధాన్ని విధించింది. 2022లో ఆ నిర్ణయాన్ని శాశ్వతం చేసింది. అయితే దీనికి వ్యతిరేకంగా ఇటీవల కాలంలో ప్రస్తుతం ఆడుతున్న బౌలర్లతో పాటు మాజీలు సైతం గళమెత్తారు. చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా భారత పేసర్ మహ్మద్ షమీ ఈ అంశాన్ని ప్రస్తావించగా.. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ ఫిలాండర్, కివీస్ దిగ్గజం టిమ్ సౌథీ కూడా అతడికి మద్దతు ప్రకటించారు. కాగా ఐసీసీ దీనిపై ఏ విధమైన ప్రకటన చేయకపోయినప్పటికీ ఉమ్మిపై నిషేధాన్ని ఎత్తేసిన తొలి మేజర్ క్రికెట్ బోర్డుగా బీసీసీఐ నిలిచింది. బీసీసీఐ నిర్ణయంతో ఐసీసీ కూడా త్వరలోనే దీనిపై పునరాలోచించే అవకాశం లేకపోలేదు.




**రెండో ఇన్నింగ్స్‌లో బంతి మార్పు**

సలైవాపై నిషేధంతో పాటు మరిన్ని కీలక ప్రతిపాదనలకు బీసీసీఐ పచ్చజెండా ఊపింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో బంతిని మార్చుకునేందుకు సారథులకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం రాత్రి పూట జరిగే మ్యాచ్‌లలో సెకండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత బంతిని మార్చుకునేందుకు సారథికి అవకాశముంటుంది. అయితే పాత బంతి ఏ స్థితిలో ఉందో అలాంటి బంతినే తీసుకునేందుకు ఫీల్డింగ్ టీమ్ కెప్టెన్.. అంపైర్‌ను అడిగే హక్కును కల్పించారు. రాత్రి మ్యాచ్‌లకు మంచు ప్రభావం ఎక్కువగా ఉండే నేపథ్యంలో బంతిపై బౌలర్లకు పట్టు చిక్కేందుకు గాను ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడనుంది. అయితే బంతిని మార్చే విషయంలో అంపైర్ తన విచక్షణతో తుది నిర్ణయం తీసుకుంటాడని బోర్డు తెలిపింది.

**సారథులకు ఉపశమనం**

స్లో ఓవర్ రేట్ కారణంగా సారథులపై నిషేధం విధించే విధానానికి బీసీసీఐ స్వస్తి పలికింది. స్లో ఓవర్ రేట్‌కు డీమెరిట్ పాయింట్లు, జరిమానా అధికంగా విధించనుండగా మరీ తీవ్రమైన పరిస్థితుల్లో మాత్రమే ఒక మ్యాచ్ నిషేధాన్ని అమలు చేయనున్నారు.

## రాజస్థాన్ సారథిగా పరాగ్

ఢిల్లీ : ఐపీఎల్ కొత్త సీజన్‌లో ఆరంభ మ్యాచ్‌లను రాజస్థాన్ రాయల్స్ తమ రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్ నేతృత్వంలో కాకుండా యువ ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్ కెప్టెన్సీలో ఆడనుంది. తొలి మూడు మ్యాచ్‌లకు పరాగ్ సారథిగా వ్యవహరిస్తాడని గురువారం రాజస్థాన్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటనలో తెలిపింది. సంజూ జట్టుతో ఉన్నా ప్యూర్ బ్యాటర్‌గానే కొనసాగుతాడు.




## ఐపీఎల్‌లో తిరుగులేని రికార్డులు, ఆరో టైటిల్‌పై గురి

శనివారం నుంచి ప్రారంభం కాబోయే ఐపీఎల్‌లో ఇది 18వ సీజన్. గడిచిన 17 సీజన్లలో తాము ఆడిన 15 సీజన్ల (2016, 2017లో రెండేండ్లు నిషేధం)లో ఐదు ట్రోఫీలు గెలవడం ఒకెత్తు అయితే ఈ టోర్నీలో ఏకంగా పదిసార్లు ఫైనల్ ఆడిన జట్టు ఏదైనా ఉందా? అంటే అది చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే. 2010, 2011, 2018, 2021, 2023లో టైటిళ్లు సాధించిన సీఎస్‌కే.. 2008, 2012, 2013, 2015, 2019లో రన్నరప్‌గా నిలిచింది. ఆడిన 15 సీజన్లలో 2020, 2022, 2024లో మినహాయిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లకుండా సీజన్‌ను ముగించలేదంటే ఆ జట్టు ఎంత నిలకడగా ఆడుతుందో అర్థం చేసుకోవచ్చు. భారత జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ సారథ్యంలో టోర్నీలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా రికార్డులకెక్కిన చెన్నై.. గత సీజన్‌లో కొత్త సారథి రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో విఫలమైంది. నిరుటి సీజన్‌లో విఫలమైనప్పటికీ 2025లో మాత్రం సత్తా చాటి ఆరో టైటిల్‌ను దక్కించుకోవాలని సీఎస్‌కే పట్టుదలతో ఉంది.

## పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి




కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) : మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శోభా రెడ్డి, టీవీ పద్మ, ఆర్పి రాణి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి సదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించింది అన్నారు. మహిళలు లేని ఇల్లు దీపం లేని కోవెల తో సమానం అని, మహిళలు ఇంటిని చక్కదిద్దే విషయంలో ఎంత శ్రద్ధ చూపిస్తారో దేశభక్తిలో కూడా అంతే శ్రద్ధ చూపించాలని అన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్ర రెడ్డి హితవు




**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు కేకులు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా , సిఓ సుజాత టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు వి. శోభరాణి, కార్యదర్శి వెంకటలక్ష్మీ, కోశాధికారి సౌజన్యపాపిరెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, ఆర్పీ రాణి, కవిత, ఎల్లకొండ శ్వేత గుప్తతో పాటుగా మహిళా గ్రూప్ లీడర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

**విద్యార్థులు 100% ఉత్తమ ఫలితాలు సాధించాలి:**


**మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు**

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ లు, ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుతూ పదవ తరగతిలో 100% ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువులు చదివి, పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే కేవలం విద్యా ద్వారానే సాధ్యం అవుతుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, నాంపల్లి మండలం విద్యలో వెనకబడిన ప్రాంతమని విద్యార్థులు కష్టపడి చదివి మండలంని చదువులో అగ్రస్థాయిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, మహిళా టీచర్లు, సంఘం నాయకులు ధనంజీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల్లో బుడగజంగం కులం చేరిక

## ఎసి అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం...కేంద్రానికి నివేదిక

## దళితులకు పెద్దపీట వేసిన ఘనత టిడిపిదన్న బాబు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు అన్నారు. దళితులకు పెద్దపీట గతంలో వేశామని, ఇప్పుడూ అందుకు కట్టుబడి పనిచేస్తున్నా మని వెల్లడించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని చేశామని, ఆ ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ- వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే నని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ- అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ- వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం అని వివరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం అంటూ.. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభాభారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదేనన్నారు. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటె-డ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని అన్నారు. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టు-బడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30లక్షల కుటు-ంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు- చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది

(మొదటి పేజీ తరువాయి)

వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

### యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

న్యూఢిల్లీ,మార్చి 20(ఆర్ఎన్ఎ): బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు-లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు- సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.

# విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి

### పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ

### సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం

### సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

### పలువురు మావోలు మరణించినట్లు సమాచారం

**రాయపూర్ (క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపూర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు- పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు- ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# హమాస్‌కు మద్దతుగా సోషల్ మీడియా ప్రచారం

### అమెరికాలో భారత విద్యార్థి బాదర్ ఖాన్ అరెస్ట్

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తరపున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో భారతీయ విద్యార్థి బాదర్‌ఖాన్ సూరిని అమెరికా భద్రతా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాదర్ ఖాన్ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జీనీయాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు- ఆయన్ని అరెస్టు చేశారు. ఆయన వీసాను కూడా రద్దు చేసినట్లు- యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ-స్ (డిహెచ్ఎస్) తెలిపింది. సోషల్ మీడియాలో హమాస్‌కు మద్దతు ప్రచారం చేయడంతో.. అతన్ని అదుపులోకి తీసుకున్నామని, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు- డిహెచ్ఎస్ స్పష్టంచేసింది. కాగా, తన అరెస్టు, బహిష్కరణపై బాదర్‌ఖాన్ ఇమ్మిగ్రేషన్ కోర్టులో సవాల్ చేశారు. తన భార్య పాలస్తీనా మూలాలు ఉండడంతోనే అమెరికా ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని, తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని బాదర్ ఖాన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాదర్‌ఖాన్ భారత్‌కు చెందిన వ్యక్తి. అయితే అతని స్వస్థలంకి సంబంధించిన వివరాలపై స్పష్టత లేదు. అయితే అతని విద్యాభ్యాసం భారత్‌లోనే గడిచినట్లు- తెలుస్తోంది. న్యూఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీలో పీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్‌పైన పిహెచ్‌డి చేశారు.

# తిరుమల క్యూలైన్ వద్ద ఘర్షణ


### పరస్పరం వాగ్వాదంలో ఒకరికి గాయాలు

**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అది కాస్తా ఘర్షణగా మారింది. చివరకు ఓ భక్తుడు ఆసుపత్రి పాలయ్యాడు. గురువారం తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద భక్తులు క్యూ లైన్‌లో నిల్చునున్నారు. ఆ క్రమంలో తన కుమారుడిని తోసిన వ్యక్తిపై అతడి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అదే సమయంలో క్యూ లైన్‌లోని వ్యక్తులంతా కలిసి... యువకుడి తండ్రిని కొట్టారు. దీంతో ఆగ్రహించిన ఆ తండ్రి.. తన చేతిలోని గాజు బాటిల్‌తో ఎదుటి వ్యక్తిపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. తోటి భక్తుడు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం గాజు సీసాతో దాడి చేసిన వ్యక్తిని వారు అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడి కారణంగా ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ప్రాణాపాయం లేదని.. అయితే బలమైన గాయం అయితే అతడికి తగిలిందని వైద్యులు వెల్లడించారు.

# వరుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

**విజయవాడ,,(క్రైమ్ మిర్రర్):** వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు.

# కార్ రేసింగ్ ట్రాక్ వద్ద శోభిత, నాగచైతన్య క్యూట్ ఫొటోలు



ప్రస్తుతం టాలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నాగ చైతన్య, శోభిత జంట ఒకటి.సమంత నుండి విడిపోయాక నాగ చైతన్య కొన్ని నెలల పాటు శోభితతో ప్రేమాయణం నడిపి గత ఏడాది వివాహం చేసుకున్నాడు. ఇక పెళ్ళైనప్పటి నుండి వీరిద్దరు చాలా సరదాగా గడుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ రోల్ పోషించే శోభిత ఎప్పటికప్పుడు వాటికి సంబంధిచిన ఫోటోస్ షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఈ జంట ఆమ్‌స్టర్‌డామ్ , మెక్సికోలలో వీధి వీధి తిరుగుతూ సరదాగా ఎంజాయ్ చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ నుండి సాయంత్రం వరకు ఎలా గడిపారో ఫోటోల ద్వారా తన అభిమానులకు తెలియజేసింది. అయితే తాజాగా ఈ జంట రేసింగ్ ట్రాక్‌పై సందడి చేసింది.తండేల్ సక్సెస్ తర్వాత నాగచైతన్య, శోభిత దంపతులు హాలిడే ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే కార్ రేసింగ్ ట్రాక్ వద్ద తమ డేను సరదాగా గడిపారు.చై, శోభిత కలిసి రేసింగ్ ట్రాక్‌లో గడిపిన క్షణాలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కాగా, చైతన్యకి రేసింగ్ అంటే చాలా ఇష్టం . అందుకే శోభితను సైతం అక్కడకు తీసుకెళ్లారు. ఆమెతో సరాదాగా రేసింగ్ కారు నడిపారు. అంతే కాదండోయ్.. నాగ చైతన్య తనకు ఇష్టమైన రేసింగ్ కారులో శోభితను కూర్చోబెట్టి ఫోటోలు దిగగా, ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవలే ఈ కపుల్ యూరప్ ట్రిప్ ఎంజాయ్ చేశారు. గతేడాది డిసెంబర్ 4న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో శోభిత మెడలో మూడు ముళ్లు వేశాడు నాగ చైతన్య. ఓ ఇంటర్వ్యూలో ఆమెతో జీవితాన్ని పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని.. తనతో అన్ని విషయాలు పంచుకుంటానని, ఎప్పుడైనా కన్‌ఫ్యూజ్ అయితే వెంటనే ఆమె సలహా తీసుకుంటానని నాగ చైతన్య స్పష్టం చేశారు. తండేల్ సక్సెస్ జోష్ లో ఉన్న నాగ చైతన్య ఇప్పుడు చాలా జోష్‌తో కనిపిస్తున్నారు. భార్య శోభితని తీసుకొని పలు ప్రాంతాలకి తిరుగుతున్నాడు. ఈ కొత్త జంటను ఇలా చూసి అక్కినేని ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. క్యూట్ కపుల్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# తమన్నా బాయ్‌ఫ్రెండ్‌కు అరుదైన వ్యాధి

సీనియర్ నటి తమన్నా భాటియా, బాలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ వర్మ వివాహం చేసుకుంటారని అభిమానులు ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పుడు షాకింగ్ న్యూస్ ఒకటి వినిపిస్తోంది. చాలా కాలంగా డేటింగ్ లో ఉన్న విజయ్ వర్మ, తమన్నా భాటియా ఇప్పుడు విడిపోయారని వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తమన్నా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. విజయ్ వర్మ ఎవరో కాదు. బాలీవుడ్ నటుడు.. అలాగే నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన ఎమ్‌సీఏ సినిమాలో విలన్ గా నటించాడు. అయితే చాలా కాలంగా ప్రేమలో మునిగి తేలుతున్నారు. అయితే ఈ ఇద్దరూ ఈ మధ్య విడిపోయారు అంటూ వార్తలు వచ్చాయి. తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చేసుకున్నారని రూమర్స్ వినిపించాయి. వాటిలో నిజం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయ్ వర్మ ఓ అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని తెలుస్తుంది. విజయ్ వర్మ తనకు విటిలిగో అంటే బొల్లి వ్యాధి ఉందని బహిరంగంగానే తెలిపారు. ఈ వ్యాధి కారణంగా తన చర్మం పై తెల్లటి మచ్చలు ఉంటాయని వివరించారు. అలాగే దాని కారణంగా తన లైఫ్ లో అశాంతి నిండిపోయింది అని తెలిపారు. ఇదిలా ఉంటే తమన్నా విజయ్ కలిసి ఓ వెబ్ సిరీస్ లోనూ నటించారు. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని తెలుస్తుంది. రీసెంట్ గానే ఈ ఇద్దరూ కలిసి హోలీ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు.



# నటి హనీ రోజ్ పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా

నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఆమెలో నాకు అదే నచ్చింది

## కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమిర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమిర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. 'నన్ను ప్రశాంతంగా ఉంచే, నాకు పీస్ ను ఇచ్చే భాగస్వామి కోసం నేను వెతుకుతున్నాను.' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్ , గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కాదు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు. గౌరి బెంగళూరులో పెరిగింది. అతను సౌత్ సినిమాల అభిమాని. ఆమె పెద్దగా హిందీ సినిమాలు చూడలేదు. గౌరీ ఏడాది క్రితం ఆమీర్ నటించిన 'దిల్ చాహ్తే హై', 'లగాన్' సినిమాలు చూసిందట. ఇక ఆమీర్ ఖాన్ మార్చి 14, 1965న జన్మించాడు. అదేవిధంగా, గౌరి ఆగస్టు 21, 1978న జన్మించింది. ఇద్దరి మధ్య దాదాపు 14 సంవత్సరాలగ్యాప్ ఉంది. ఈ విషయం గురించి బాలీవుడ్ లో చాలా చర్చ జరుగుతోంది.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.